

తెయూకు మంత్రి వెయ్యి కోట్లు తేవాలి

సీఎంకు సన్నిహితంగా ఉండే మంత్రి ప్రశాంత్ రెడ్డి వర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు మంజూరు చేయించాలని వీసీ పేర్కొన్నారు.

- 8లో ▸



తుంగలో తొక్కిన ప్రభుత్వం

బీఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు.

- 8లో ▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం 42.6 /29.9

ఉదయం నుంచే ఎండ తీవ్రత ఉంటుంది. ఉక్కపోతగా ఉంటుంది. మధ్యాహ్నం వడగాలులు వీస్తాయి. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

వర్సిటీ సెలవులు రద్దు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీకి జూన్ 1నుంచి 9వరకు ప్రకటించిన సెలవులను రద్దు చేస్తున్నట్లు వీసీ ప్రొఫెసర్ రవీందర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సెలవులపై శుక్రవారం వీసీ రవీందర్‌తో విద్యార్థి సంఘాల నాయకులు వాగ్వాదానికి దిగారు. తాత్కాలికంగా సెలవులను రద్దు చేయడం కాదని, అధికారికంగా సర్క్యులర్ జారీ చేసేదాకా ఛాంబర్ నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. దీంతో సెలవులను రద్దు చేస్తున్నట్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వీసీ ప్రకటించారు. విద్యార్థులకు తరగతులు శనివారం నుంచి ప్రారంభమవుతాయని సర్క్యులర్ జారీ చేశారు.

'స్వయం ప్రతిపత్తి' పొడిగింపు

నిజామాబాద్‌అర్బన్ : గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి (అటానమస్) హోదాను ఐదేళ్లు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మినిస్టరీ ఆఫ్ ఇండియా నుంచి లేఖ అందినట్లు పేర్కొన్నారు. 2026–27 వరకు స్వయం ప్రతిపత్తిని యూజీసీ పొడిగించింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామన్నారు.

రైతు దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



డొంకేశ్వర్ (ఆర్మూర్)/మోర్తాడ్(బాల్కొండ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించనున్న రైతు దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 106 రైతు వేదికలను ముస్తాబు చేశారు. సాగు రంగానికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, ముందస్తుగా పంటలు వేసుకోవాల్సిన ఆవశ్యకత, ఆయిల్ పామ్‌సాగుతో సమకూరే లాభాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, ఇతర విషయాలను వివరిస్తారు. రైతులు అందంగా అలంకరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో ర్యాలీగా రైతు వేదికలకు తరలివచ్చేలా చర్యలు చేపడుతున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ అందరికీ ఆహ్వానాలు అందించారు. రైతు దినోత్సవ వేడుకలపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఒక్కో క్లస్టర్‌లో 500 మంది నుంచి వెయ్యి మంది వరకు రైతులను సమీకరిస్తున్నారు. రైతులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేయనున్నారు. కాగా వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో రైతువేదికకు రూ.50 వేల చొప్పున నిధులను కేటాయించింది. ఈ నిధులు సరిపోవని నిర్వాహకులు పెదవి విరుస్తున్నారు.

సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శం

- తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది
- విద్య, వైద్యం, వ్యవసాయంలో పురోగతి
- సంక్షేమ పథకాలతో సబ్బండ వర్ణాల్లో ఆనందం
- 'దశాబ్ది' ఉత్సవాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి





> మానవీయమైన దృక్పథం.. నిర్మాణాత్మకమైన ఆలోచన.. ప్రణాళికా రచన.. పారదర్శకమైన పరిపాలన.. వీటన్నిటి మేలు కలయిక "తెలంగాణ మోడల్".. నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతోంది..
>
> – మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్ నాగారం : ప్రజాసంక్షేమం, అభివద్ధిలో యావత్ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో జరిగిన రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలలో మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామ కృషి చేస్తోందన్నారు. వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఈనెల 22 వరకు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే..



- ■ ఆసరా పెన్షన్లు: 2,78,512 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ఆసరా పెన్షన్ల కింద రూ.558.67 కోట్లు ఖర్చు.

- ■ వ్యవసాయాధారితమైన జిల్లాలో నీటి పారుదల రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించాం. 2014లో ఉన్న 4.14 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం 2022 నాటికి 5.40 లక్షల ఎకరాలకు పెరిగింది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.
- ■ 2022–23 యాసంగిలో 5 లక్షల 92 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 84,807 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ. 552 కోట్లు వారి ఖాతాలో జమ చేశాం.
- ■ గొర్రెల పథకం కింద 8,384 మందికి లబ్ధి, రూ.226.94 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజ్ 20, 21, 21అ పనులు నడుస్తున్నాయి. రూ.1,999.56 కోట్లతో శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకాన్ని చేపట్టాము.
- ■ జిల్లాలో 380 కి.మీటర్ల డబల్ లేన్ రహదారులు ఉంటే తొమ్మిదేళ్లలో 566 కి.మీటర్లు అదనంగా డబల్ లేన్లుగా 115 శాతం అభివృద్ధి.
- ■ 530 గ్రామ పంచాయితీలలో పల్లె ప్రకృతి వనాలు, 120 బృహత్ పల్లె ప్రకృతి వనాలు, 490 క్రీడా ప్రాంగణాలు, 530 వైకుంఠ ధామాల ఏర్పాటు. గ్రామాల్లో రూ. 689.96 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం.
- ■ 2023 నాటికి జారీచేసిన జాబ్ కార్డుల సంఖ్య 2,55,012 కు చేరింది. 63.01 లక్షల పనిదినాలు కల్పించిరు. 93.29 కోట్లు చెల్లించాము.
- ■ నగర మున్సిపాలిటీలో ఇప్పటివరకు రూ. 962 కోట్లు వివిధ పథకాలకు కేటాయింపు. అమృత్ వాటర్ సప్లై పథకానికి రూ. 110 కోట్లు. రూ. 246 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. రూ. 300 కోట్లతో రోడ్లు అభివృద్ధి అయ్యాయి. సీఎం కేసీఆర్ నిజామాబాద్ అర్బన్ ప్రాంతానికి రూ. 100 కోట్లు కేటాయించారు. కళాభారతి, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టనున్నాం.
- ■ నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రూ. 12.25 కోట్లతో వివిధ పనుల అభివద్ధి. ఆర్మూర్ పట్టణంలో ఇప్పటి వరకు రూ. 277 కోట్లతో, బోధన్‌లో రూ. 120 కోట్లతో , భీమ్‌గల్‌లో రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.
- ■ మిషన్ భగీరథ పథకం క్రింద అన్ని గ్రామీణ ఆవాసాలకు పూర్తి స్థాయిలో కుళాయిలను ఏర్పాటు చేసి 100 శాతం శుద్ధమైన నీటిని సరఫరా చేస్తున్నాం.
- ■ జిల్లాలో 407 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి 'మనఊరు – మన బడి / మన బస్తీ – మన బడి' కింద రూ. 150.10 కోట్లతో పనులు ప్రారంభం.
- ■ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 35 శాతం నుంచి 72 శాతానికి పెరిగాయి.
- ■ షెడ్యూల్డు కులాలకు 27 గ్రామాల్లో 53.06 ఎకరాలలో 1604 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు పంపిణీ.



అమరవీరుల స్థూపం వద్ద నేతల నివాళి



- ■ కంటి వెలుగు: కంటి వెలుగు రెండో విడతలో 7,14,442 మందికి కంటి పరీక్షలు చేసి 86,243 రీడింగ్ అద్దాలు పంపిణీ..





కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు గణేశ్‌గుప్తా, జీవన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తదితరులు

- ■ తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ : ఇప్పటి వరకు 2,12,864 మంది రోగుల వద్ద నుంచి 4,83,142 శాంపిల్స్ సేకరించి 8,87,442 రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది.
- ■ దళిత బంధు పథకం : 2021–22 లో 550 మంది లబ్ధిదారులకు రూ. 55 కోట్ల ఆర్థిక సహాయం అందజేత.
- ■ కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ : జిల్లాలో 21,103 మంది లబ్ధిదారులకు రూ. 211.27 కోట్ల పంపిణీ.

కార్యక్రమంలో అమరవీరుల కుటుంబాలను మంత్రి ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 132 అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు ప్రశంస పత్రాలు అందించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణేశ్ గుప్తా, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్, అడిషనల్ కలెక్టర్‌లు చిత్ర మిశ్రా, చంద్రశేఖర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చిన్నారుల నృత్యాలు



పేరిణి నృత్యం చేస్తున్న కళాకారులు

దశాబ్ది ఉత్సవాలు ఓ డ్రామా

వైఫల్యాలు కప్పిపుచ్చుకోడానికే..

- రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు సృష్టించిన కేసీఆర్ ప్రభుత్వం
- పీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : కేసీఆర్ ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దశాబ్ది ఉత్సవాల డ్రామా చేస్తున్నారని పీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డీసీసీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలకు విలువనిచ్చిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం కల సాకారం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకపోగా అన్ని వర్గాల ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన పరిస్థితులు కల్పించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియాగాంధీ లక్ష్యం, తెలంగాణ అమరవీరుల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేల పింఛను ఇస్తామన్నారు. గుర్తింపు కార్డు, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రూరల్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారెడి పాల్గొన్నారు.



సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల

వివాదాలకు తెరపడేనా !

- నేడు తెయూ పాలకమండలి సమావేశం
- హాజరైతే సర్వీస్ నుంచి సస్పెండ్ చేస్తా : ఇంటర్నల్ సభ్యులకు వీసీ హెచ్చరిక
- యూనివర్సిటీలపై ఐఏఎస్ అధికారులకు అవగాహన లేదంటూ సంచలన వ్యాఖ్యలు



తెయూ(డిచ్‌పల్లి) : నిత్యవివాదాలతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి (ఈసీ) సమావేశం శనివారం హైదరాబాద్‌లోని రూసా భవనంలో జరగనుంది. ఇప్పటికే వీసీ వర్సెస్ ఈసీగా రెండు నెలలుగా కొనసాగుతున్న ఈ వివాదానికి ఇప్పట్లో తెరపడేలా కనిపించడం లేదు. ఈసీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ యాదగిరిని నియమించారు. అయితే వీసీ ప్రొఫెసర్ డి రవీందర్‌గుప్తా మాత్రం ఈసీ నిర్ణయాన్ని బేఖాతరు చేస్తూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్యను నియమించారు. ఈ నెల 27న ఈసీ కి మాత్రమే రిజిస్ట్రార్ ను నియమించే అధికారం ఉంటుందని, వీసీకి ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌ను సైతం నియమించే అధికారం ఉండదని, కేవలం ఈసీ తీర్మానాలు మాత్రమే అమలు చేయాలని లేదంటే తీవ్రంగా పరిగణించాల్సి వస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పేరిట వీసీ కి లేఖ పంపించారు. అయినా వీసీ తన తీరు మార్చుకోలేదు. ఢీ అంటే ఢీ అంటూ మొండిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముందుకెళుతున్నారు. ఈ నెల 29న ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ కనకయ్య మధ్య నేనంటే నేనే రిజిస్ట్రార్‌ను అంటూ కుర్చీ కోసం తీవ్ర వాగ్వాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు ఈసీ సమావేశం జరుగనుంది. తన అనుమతి లేకుండా ఈసీ సమావేశానికి హాజరు కావద్దని వీసీ గురువారం ఈసీ సభ్యులందరికీ లేఖ రాశారు. ఒక వేళ హాజరైతే సర్వీస్ నుంచి సస్పెండ్ చేస్తానని వర్సిటీ ఇంటర్నల్ ఈసీ సభ్యులను వీసీ శుక్రవారం బహిరంగంగా హెచ్చరించారు. వీసీ హెచ్చరికలను పట్టించుకోకుండా ఈసీ సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలనే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్య శుక్రవారం తెలుగు అధ్యాపకురాలు త్రివేణి ని బోర్డ్ ఆఫ్‌చైర్మన్ (బీవోఎస్) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే దశాబ్ది ఉత్సవాల సర్క్యులర్ జారీ చేశారు.

ప్రభుత్వాన్ని తప్పదోవ పట్టిస్తున్నారు..

- వీసీ ప్రొఫెసర్ రవీందర్‌గుప్తా

మన ఈసీ మెంబర్లే మనకు సహకరించడం లేదు. విద్యార్థులను రెచ్చగొట్టి వీసీ చాంబర్‌లోకి పంపిస్తున్నారు. విద్యార్థులేమో బల్లల పైకి ఎక్కి అల్లరి చేస్తున్నారు.. ఇలా ఎక్కడైనా చేస్తారా.. అంటూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ గుప్తా అన్నారు. ఈసీ సభ్యులు సహకరించపోవడం వల్ల వర్సిటీకి తీవ్ర నష్టం జరుగుతోంది. ఈసీ సమావేశాల్లో చైర్మన్ ఉండాలి. అయితే చైర్మన్‌గా వ్యవహరించాల్సిన నాకు సమాచారం లేకుండానే సమావేశాలు మరోరకంగా జరుగుతున్నాయి. ఈసీ మెంబర్, కళాశాల విద్యాక మిషనర్ నవీన్‌మిట్టల్ ఆధ్వర్యంలో ఈసీ సమావేశాలు నిర్వహించడం తప్పు.. 2023 ఏప్రిల్ 19న జరిగిన తెయూ 55వ ఈసీ తీర్మానాలు అమలు నిలిపివేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తదుపరి ఈసీ సమావేశాలు నిర్వహించడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది కాబట్టి ఈసీమెంబర్లు సమావేశానికి వెళ్లకూడదు. నా అనుమతి లేకుండా ఈసీ సమావేశాలకు వెళితే సభ్యులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటాం. ఈసీ మెంబర్లు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఐఏఎస్ సర్వీస్‌లో నవీన్‌మిట్టల్ సీనియర్, వాకాటి కరుణ జూనియర్ అయినా.. ప్రిన్సిపాల్ సెక్రటరీ హోదాలో ఉన్న ఆమెను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఐఏఎస్ అధికారులకు యూనివర్సిటీ విషయాలపై సరైన అవగాహన లేదు.

అడకత్తెరలో పోకచెక్కలా ఈసీ సభ్యుల పరిస్థితి

తెయూ పాలకమండలి (ఈసీ) సభ్యుల పరిస్థితి ప్రస్తుతం అడకత్తెరలో పోకచెక్కలా తయారయ్యింది. ఏప్రిల్ 19 తర్వాత ఇప్పటి వరకు ఐదు సమావేశాలు జరిగాయి. వాటిన్నింటికి వీసీ రవీందర్ మినహా మిగిలిన మెజార్టీ ఈసీ సభ్యులు హాజరయ్యారు. 5 సమావేశాలకు హాజరైన తర్వాత ఇప్పుడు హైకోర్టు ఉత్తర్వుల సాకుతో సమావేశానికి పోవద్దంటే ఎలా అంటూ ఈసీ సభ్యులు విమర్శిస్తున్నారు. సమావేశానికి వెళితే వీసీతో సమస్య.. వెళ్లకపోతే ఉన్నత విద్యాశాఖ అధికార్లతో సమస్య అంటూ ఈసీ సభ్యులు వాపోతున్నారు.

ఏదేమైనా నేడు జరుగనున్న సమావేశానికి హాజరు కావాలని ఈసీ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. సమావేశానికి హాజరై వీసీ రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రార్ వివాదానికి ముగింపు పలుకాలని వాకాటి కరుణ, నవీన్‌మిట్టల్‌తో గట్టిగా మాట్లాడాలని సిద్ధమైనట్లు సమాచారం.

దీంతో నేడు జరగబోయే ఈసీ సమావేశంలో వీసీ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, రిజిస్ట్రార్ వివాదం తేలుస్తారో లేదోనని అన్ని వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అలాగే ప్రభుత్వం వీసీ పై చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై వర్సిటీ వర్గాలు, విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలు

నిజామాబాద్ అర్బన్: ఇంటర్ ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరానికి ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాని, ఫెయిల్ అయిన విద్యార్థులు హాజరు కావల్సి ఉంటుందన్నారు. నిజామాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఖిల్లా)లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మీరాకుమారిని కలిసిన మాజీ మేయర్ సంజయ్



ఖలీల్వాడి: హైదరాబాద్లో లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమారిని కాంగ్రెస్ సీనియర్ నేత, నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ శుక్రవారం కలిశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆమె హైదరాబాద్కు రాగా మర్యాదపూర్వకంగా కలిశారు.

యథేచ్ఛగా ఇసుక దందా

- గాండ్లపేట్ శివారులోని ఒర్రె నుంచి తరలింపు



మోర్తాడ్: మండలంలోని గాండ్లపేట్ శివారులోని ఒర్రె, పెద్దవాగు నుంచి ఇసుక తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే పట్టపగలే ఇసుకను దోచేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. వాగు, ఒర్రె నుంచి ఇసుకను తోడి రైల్వే స్టేషన్ పరిసరాల్లో నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రిపూట పెద్ద వాహనాల్లో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో గుర్తింపు పొందిన ఇసుక పాయింట్లు సుంకెట్, పాలెం మాత్రమే ఉన్నాయి. వాల్టా నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి రుసుం చెల్లించి ఇసుకను తరలించాలి. ఇసుక అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది.

పార్టీ బలోపేతానికి కృషి

కామారెడ్డి టౌన్: జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతం కోసం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో చర్చించినట్లు రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నీలం రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ జిల్లా నాయకులతో కలిసి షర్మిలతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిస్థితులపై చర్చించారు. పార్టీ బలోపేతంపై మాట్లాడినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నీలం సుధాకర్ తదితరులున్నారు.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్లో జరిగిన వేడుకల్లో మంత్రి ప్రశాంత్రెడ్డి, ఎమ్మెల్యే, అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



నృత్యం చేస్తున్న డిచ్పల్లి బాలసదనం విద్యార్థులు



సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీసీపీ (అడ్మిన్) మధుసూదన్రావు



సీపీ క్యాంప్ ఆఫీస్లో ఎస్బీ సీఐ శ్రీశైలం



బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల



మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మేయర్ నీతూకిరణ్, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్గుప్తా.



విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

ఉత్తమ సేవలకు అవార్డులు

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు అవార్డులు అందజేశారు. 132 మంది ఉద్యోగులకు మంత్రి ప్రశాంత్రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు అవార్డులు అందజేశారు.



అవార్డు అందుకుంటున్న జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్



జయసుధ, జిల్లా పంచాయతీ అధికారి



దుర్గాప్రసాద్, డీఈవో



సత్యనారాయణ, ఏడీ మైన్స్



సింహాచలం, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్



జగదీష్కుమార్, సివిల్ సప్లయ్ మేనేజర్



నాగోరావ్, ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్



ప్రతిమారాజ్, జీజీహెచ్ సూపరింటెండెంట్



రవి, ఆర్డీవో నిజామాబాద్



రాజేశ్వర్, ఆర్డీవో, ఆర్డీవో



గోవింద్ జెడ్పీ సీఈవో



శంకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



దేవదాస్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీఎస్డబ్ల్యూఐ డీసీ

తెయూకు మంత్రి రూ.వెయ్యి కోట్లు తేవాలి

- అందరి సహకారంతోనే వర్సిటీ అభివృద్ధి
- కనివినీ ఎరుగని రీతిలో దశాబ్ది ఉత్సవాలు
- వీసీ రవీందర్



మాట్లాడుతున్న తెయూ వీసీ రవీందర్

తెయూ(డిచ్పల్లి): ముఖ్యమంత్రి కేసీఆర్కు సన్నిహితంగా ఉండే జిల్లాకు చెందిన మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు మంజూరు చేయించాలని వీసీ డి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పరిపాలనా భవనం వద్ద వీసీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి ప్రశాంత్రెడ్డితో పాటు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వర్సిటీ అభివృద్ధికి నిధుల గురించి సీఎంతో మాట్లాడాలని కోరారు. అందరు సహకరిస్తేనే యూనివర్సిటీ అభివృద్ధి సాధ్యమన్నారు. వీసీ ఒక తోవ, ఈసీ ఒక తోవ పోతే ఎలా అన్నారు. రిజిస్ట్రార్ నియామకం విషయం రెండు నెలలుగా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఈసీకి రిజిస్ట్రార్ ను నియమించే అధికారం లేదని చెప్పారు. తనకు సమాచారం లేకుండానే ఈసీ సమావేశాలు నిర్వహిస్తున్నారని, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఇది నేరమన్నారు. ఈ విషయాన్ని ఈసీ సభ్యులకు ఇప్పటికే చెప్పామని, అయినా తదుపరి సమావేశానికి వెళ్తే ఇంటర్నల్ ఈసీ సభ్యులను సర్వీస్ నుంచి సస్పెండ్ చేస్తామని వీసీ హెచ్చరించారు. వీసీని పక్కకు పెట్టి ఈసీ సభ్యులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు. పాలకమండలి వర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈసీ సభ్యులు విద్యార్థులను రెచ్చగొట్టి వీసీ ఛాంబర్కు పంపించడం దారుణమన్నారు. విద్యార్థుల కోరిక మేరకు సెలవులు రద్దు చేస్తున్నామని, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. న్యూసెన్స్ చేసే విద్యార్థులపై సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. దశాబ్ది ఉత్సవాలను తెయూలో పది రోజుల పాటు కనివినీ ఎరుగని రీతిలో ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ కనకయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో రౌడీషీటర్ హత్య కేసు నిందితులు!

ఖలీల్వాడి: రౌడీ షీటర్ ఆరిఫ్ డాన్ హత్య కేసులో ప్రధాన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. దొంగతనం కేసులో బోధన్ కోర్టుకు పేషీపై వెళ్లి వస్తుండగా ఆరిఫ్ డాన్ను హతమార్చిన విషయం తెలిసిందే.. ఏసీపీ కిరణ్కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం నిందితులను పట్టుకునేందుకు బోధన్కు చెందిన ఇద్దరు సీఐలు ప్రేమ్కుమార్, శ్రీనివాస్రాజు నేతృత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ కేసులో కీలక నిందితులను పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. జనవరి 1న ఇబ్రహీం ఛావూస్ అలియాస్ జంగిల్ ఇబ్బును చంపినందుకు ప్రతీకారంగా ఆరిఫ్ను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. ఆరిఫ్ను చంపడానికి నగర శివారులో నిందితులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. గురువారం బోధన్ కోర్టుకు వెళ్తున్నడన్నా సమాచారం మేరకు నిందితులు హత్యకు వేసుకున్న ప్రణాళికను అమలు చేశారు. ఆరిఫ్ను హత్య చేసిన వారిలో అతనికి అత్యంత సన్నిహితులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆరిఫ్ జైలు నుంచి వచ్చిన తర్వాత ఇబ్బు అనుచరులతో తనకు ప్రాణభయం ఉన్నట్లు అనుచరులకు చెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా ఆరిఫ్ అనుచరులు ఇద్దరితో ఆర్థిక లావాదేవీల్లో తేడాలు రావడంతో తమను కూడా ఆరిఫ్ హత్య చేస్తాడని భావించినట్లు తెలిసింది. దీంతో ఆరిఫ్ను చంపడానికి వారు కూడా సహకరించినట్లు సమాచారం.

ఇందల్వాయి కేసులో ముగ్గురు!

ఖలీల్వాడి: ఇందల్వాయి వద్ద పోలీసుల కాల్పుల్లో తప్పించుకున్న ట్రాన్స్ఫార్మర్ దొంగల కోసం రెండు బృందాలు రాజస్థాన్ వెళ్లినట్లు తెలిసింది. ట్రాన్స్ఫార్మర్ దొంగల నుంచి రాగి కాయిల్స్ను కొనుగోలు చేసిన హైదరాబాద్కు చెందిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. దొంగలు వదిలి వెళ్లిన కారు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ముఠా జిల్లాలో కాకుండా ఇతర ప్రాంతాల్లో సుమారు 150 నుంచి 200 ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో నుంచి రాగికాయిల్స్ను తీసుకువెళ్లినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. రాజస్థాన్ ముఠా సభ్యులను పట్టుకునేందుకు పోలీసులు మూడు రోజులుగా అక్కడే మకాం వేశారు. దొంగలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరించినట్లు సమాచారం. ట్రాన్స్ఫార్మర్ నుంచి తీసిన రాగి కాయిల్స్ను హైదరాబాద్లో మూడు చోట్ల అమ్మినట్లు గుర్తించారు. రాగి కాయిల్ కొన్న వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

ఇంటిగ్రేటెడ్ పీజీ పరీక్ష ఫీజు గడువు 6 వరకు

తెయూ(డిచ్పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ పీజీ (ఏపీఈ/పీసీహెచ్) కోర్సులకు సంబంధించి 8వ, 10వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ థియరీ, ప్రాక్టికల్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈ నెల 6 తుది గడువని కంట్రోలర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో 9వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. అప్లయిడ్ ఎకనామిక్స్ రెగ్యులర్ అన్ని సబ్జెక్టులకు రూ.500, ఎమ్మెస్సీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ రెగ్యులర్ సబ్జెక్టులకు రూ.600 చెల్లించాలన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

రేపు బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

కామారెడ్డి అర్బన్: జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న ఆదివారం ఉదయం 8 గంటలకు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సందీప్గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. అండర్–11 బాలురు, బాలికల నుంచి అండర్–75 వరకు పురుషులు, మహిళలు సింగిల్స్, డబుల్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 8185866017 నంబరును సంప్రదించాలని సూచించారు.

అమరుల ఆశయాలను తుంగలో తొక్కిన ప్రభుత్వం



నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మోహన్రెడ్డి

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పాటైన బీఆర్ఎస్ ప్రభుత్వం అమర వీరుల ఆశయాలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రాన్ని ఇచ్చినందుకు సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ నగరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా, వర్ని చౌరస్తా, గాంధీ చౌక్, రైల్వే స్టేషన్ మీదుగా తిరిగి కాంగ్రెస్ భవన్ వరకు ఈ ధన్యవాద మోటారు సైకిల్ ర్యాలీ జరిగింది. మానాల మోహన్రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి, అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకే ప్రస్తుతం దశాబ్ది ఉత్సవాల అలజడి అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల ఆశయాలను, సోనియాగాంధీ లక్ష్యాలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. కేవలం దోచుకోవడం, దాచుకోవడం అనేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందని విమర్శించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. అర్బన్ ఇన్చార్జి తాహెర్బిన్ హందాన్, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, కార్పొరేటర్ గడుగు రోహిత్, రామర్తి గోపి, విక్కీ యాదవ్, రాజ నరేందర్ గౌడ్, అభుద్ బిన్ హందాన్, సంతోష్, ముస్తాఫ, వినోద్, అష్రఫ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గ్యాస్ సిలిండర్ లీకై బాలికకు గాయాలు



గాయపడ్డ శృతి

తాడ్వాయి: తాడ్వాయిలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ లీకై బాలికకు గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన రుక్కుంబాయి తన మనవరాలు శృతితో కలిసి ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకైంది. దీంతో మంటలు చెలరేగాయి. ఇది గమనించిన వారిద్దరు సిలిండరు బయటకు తీసుకొస్తుండగా శృతి కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. ఇంట్లో ఉన్న కూలరు, కొంత నగదు కాలి బూడిదయింది. స్థానికులు కొంతమంది వచ్చి మంటలను ఆర్పివేశారు. అగ్నిమాపక శకటం కూడా వచ్చి మంటలను చల్లార్చింది.

గుంజ్లిలో గుడిసె దగ్ధం

మాక్లూర్: మండలంలోని గుంజ్లిలో గురువారం అర్ధరాత్రి ఓ గుడిసె కాలిపోయింది. గ్రామానికి చెందిన సరికెల గంగవ్వ గుడిసెలో నివాసం ఉంటుంది. రాత్రి వంట చేసిన అనంతరం సిలిండర్ బంద్ చేయకుండానే నిద్రపోయింది. అర్ధరాత్రి లేచి విద్యుత్ బల్బు వేయటంతో ఒక్కసారిగా మంటలు అంటుకొని గుడిసె కాలిపోయింది. తహసీల్దార్ శంకర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. గంగవ్వకు రూ.5 వేల నగదు అందజేశారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు

డొంకేశ్వర్: డొంకేశ్వర్ సర్పంచ్ భర్త నాయకుడి వెంకటస్వామి(చందు)పై గురువారం రాత్రి జరిగిన దాడి ఘటనలో పలువురిపై కేసు నమోదైంది. గ్రామానికి చెందిన శోభన్, కిషన్, చంద్రశేఖర్, దిలీప్, రామకృష్ణతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చెరువులో పడి మహిళ మృతి

ఎడపల్లి: మండలంలోని అంబం గ్రామానికి చెందిన బోయి గంగవ్వ(54) చెరువులో పడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గంగవ్వకు మతిస్థిమితం సరిగా లేదు. గురువారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన ఆమె శుక్రవారం అంబం చెరువులో శవమై తేలింది. మృతురాలి భర్త లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

బైక్లో నుంచి బంగారం, నగదు చోరీ

బోధన్టౌన్: బోధన్లోని గోశాల ప్రాంతంలో ఏ1 పౌల్ట్రీ వద్ద గురువారం మధ్యాహ్నం బైక్ ముందు కవర్లో పెట్టిన 16 తులాల బంగారం, రూ.లక్షా 85 వేల నగదును ఎత్తుకెళ్లారు. సీఐ ప్రేమ్కుమార్ తెలిపిన వివరాలు.. పట్టణంలోని శక్కర్నగర్ కాలనీకి చెందిన సయ్యద్ మస్తాన్ వ్యాపారం చేస్తుంటాడు. గురువారం మధ్యాహ్నం ఆచన్పల్లి కాలనీ లోగల యూనియన్ బ్యాంకులో గోల్డ్ లోన్ డబ్బులు చెల్లించి 16 తులాల బంగారం విడిపించాడు. అనంతరం ఎస్బీఐ బ్యాంక్లో రూ.లక్షా 85 వేల నగదును డిపాజిట్ చేయడానికి వెళ్లాడు. బ్యాంకులో జనాలు ఎక్కువగా ఉండడంతో నగదుతో పాటు బంగారాన్ని తన ద్విచక్ర వాహనం ట్యాంకు కవర్లో పెట్టుకొని గోశాల ఏరియాకు వెళ్లాడు. ఏ1 పౌల్ట్రీ దుకాణం ఎదుట బైక్ నిలిపి దుకాణంలో గుడ్లు కొనుగోలు చేయడానికి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి వాహనం ముందు కవర్లో పెట్టిన బంగారం, నగదు బ్యాగ్ కనిపించలేదు. దీంతో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఆర్మూర్టౌన్: ఆలూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బాధితుడు చిన్న గంగాధర్ తెలిపిన వివరాలు.. గంగాధర్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బంగ్లాపై నిద్రిస్తున్న సమయంలో దొంగలు తాళం ధ్వంసం చేసి లోనికి చొరబడ్డారు. బీరువాలో ఉన్న 8 తులాల బంగారం, రూ.25వేల నగదు ఎత్తుకెళ్లారు. అలాగే పాస్పోర్ట్, పట్టాపాస్బుక్ సైతం చోరీ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి



శంకర్

ఎడపల్లి: మండలంలోని జంలం శివారులో శుక్రవారం బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో బోధన్లోని రాకాసిపేటకు చెందిన కందికట్ల శంకర్(48) మృతిచెందగా అతని భార్య, కూతురుకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాకాసిపేటకు చెందిన కందికట్ల శంకర్, మల్లేశ్వరి దంపతుల కూతురు గాయత్రికి సారంగాపూర్ మైనార్టీ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీటు వచ్చింది. ఆమెను అడ్మిషన్ చేసి బోధన్ తిరిగి వెళ్తుండగా జంలం శివారులో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొంది. శంకర్కు తీవ్రగాయాలు కాగా కూతురు, భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. శంకర్ను నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతిచెందాడు. మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

టాటా ఏస్ ఢీకొని ఒకరు..

మాచారెడ్డి: మండలంలోని ఘన్పూర్ శివారులో కామారెడ్డి, సిరిసిల్ల రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మాచారెడ్డి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు.. లింగంపేట మండలం బానాపూర్కు చెందిన కొత్తూరు చిప్ప రాజు(40) కొద్ది రోజులుగా బాన్సువాడలో నివసిస్తున్నాడు. సొంత పనుల నిమిత్తం సిరిసిల్ల నుంచి తిరిగి బాన్సువాడ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏస్ టైరు పేలి రాజు బైక్ను ఢీకొనగా కింద పడిపోయాడు. దీంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రెండు బైక్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

పిట్లం: మండలంలోని చిన్నకోడప్గల్ గ్రామ శివారులో 161 జాతీయ రహదారిపై శుక్రవారం రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. పెద్ద కొడప్గల్ మండలంలోని దేవిసింగ్ తండాకు చెందిన గోతి శ్రీరామ్ బైక్పై పిట్లం వెళ్తుండగా చిన్నకొడప్గల్ శివారులో ఎదురుగా వస్తున్న పిట్లంకు చెందిన కాశిరాం బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హైవే సిబ్బంది అంబులెన్స్లో పిట్లం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.